
# పరమపద సోపానము




## ఇసుకపల్లి దక్షిణామూర్తి

జర్రున చెయ్యి జారింది. రెండో చేత్తో మొవ్వ పట్టుకుని పైకి పాకటానికి శతవిధాల ప్రయత్నం చేస్తున్నాడు గోపాలం. ముఖంమీద పట్టినచెమట కారిపోతూ నోట్లోకి ఉప్పగా వస్తున్నది. "థూ.... థూ...." ఉమ్మివేస్తున్నాడు కాళ్ళతో తాటిచెట్టు పట్టుజారి పోకుండా ఉండాలని తిప్పలు పడుతున్నాడుగాని కాళ్ళు దొక్కుపోతున్నాయి. గీసుకుపోయిన చోట అక్కడక్కడా రక్తం చిమ్ముతోంది. చెయ్యి జారిందా........"గోవిందా...." అంత ఎత్తునుండి కిందకి పండిన తాడి పండులా కాకి వాలకుండానే రాలిపోవాలి. నేల కటికనేల. పొలం గట్టుమీద లేక పోతే దూది పరుపులుంటాయా ఛ.... ఛ....కింద నరసయ్య చుట్టపొగ వదులుతునే ఉన్నాడు. వీడి చుట్ట కాలిపోను. ఆ పొగ తాడిచెట్టు వెంబడి పైకి పాకి తన ముక్కులోకి చొరబడుతోంది. అసలంతా వీడిమూలానే వచ్చింది వీడు కనిపించకపోతే తను తాడిచెట్టు ఎక్కేవాడేకాదు. ప్రతి వెధవ అన్న మాటలకు పౌరుషం తెచ్చుకుంటే ఇలాంటి గతే పడుతుంది. ఒరేయ్ నరసయ్యా....

పిమూలాన గదర్గా ఈ అవస్థ అంతావచ్చి పడింది. పక్కన వాడెవడు. భద్రయ్యో చెంచురామయ్యో వాడిచెవిలో ఏదోనూరి పోస్తున్నాడు. ఇక్కడినుంచి పడిపోతా దేమోనని గోపాలానికి ఎంత భయంగా ఉన్నదో కిందవాళ్ళకీ అంత భయంగానే ఉంది పట్టుచిక్కక కిందపడ్డాడా బుర్ర రామకీర్తన పాడుతుంది. కింద నిలబడ్డ వాళ్ళ బుర్రలు వంత పాడాల్సి వస్తుంది. గోపాలం చేతిమీదకి గండుచీమ పకటి పాకుతోంది. దానికేం తెలుసు తనబాధ. నరనయ్యాని అని ఏం లాభం.

"చీమా....చీమా కుట్టకుండా ఉంటే కిందకి దిగినతర్వాత మామగారిని అడిగి బెల్లంతెచ్చి పెడతాను....పోనీ పంచదార పటిక బెల్లం....అరే....కుట్టింది. లాగేపే దాకా పోదు రెండుచేతులూ ప్రాణరక్షణకే సరిపోతుంటే చీమని పీకి పారెయ్యటానికి మరొక చెయ్యి ఎక్కడనుంచి వస్తుంది. గోపాలానికి వళ్ళు మండి పోతోంది.

ఆరోజు లేచినవేళ ఎవరిముఖం చూశాడు. ఇంకెవరు? పక్కమీదనుంచి లేవగానే మామగారి పటం కనిపించింది. ఆ గదిలో నుంచి ఆ ఫొటో తీసిపారెయ్యాలని పెళ్ళయిన నాటినుండి అనుకుంటు న్నాడు. మామగారు బావగారు వక్కరే అయిరి. ఆ ఫొటో తీసెయ్యటం అమ్మకు ఇష్టంలేదు. అయిన సంబంధం చేసుకున్నంత బుద్ధి తక్కువలేదు "అందులో అక్కకూతురు మరీ అధ్వాన్నం. అంతా నెత్తికెక్కుతారు....అక్క; బావ...అక్కకూతురు....వకరననేల అంతా ఎక్కేవాళ్లే. అక్కకూతురు అయితే పుట్టినప్పటినుండి బుజంమీదనే ఉన్నది. "పరికిణీ ముడేసి పెట్టు మామయ్యా....' అని వచ్చేది. అది ఇప్పుడు గుర్తుకువస్తే ఎంత అశ్లీలం. సెన్సారు వాళ్ళు వప్పుకుంటారా....పెద్ద మనుష్యులమధ్య ఆ మాట చెప్పొచ్చా. అట్లాంటిదాన్ని చివరికి పెళ్ళి చేసుకోక తప్పలేదు. అంతా నూరి పోశారు. ఆఖరికి దుకాణం రామశేషు కూడా మేనకోడల్ని చేసుకోవటానికి ముందు వెనక చూస్తావేమిటోయి.... ఎగిరి గంతెయ్యక" అన్నాడు గెంతటమంటే ఈ తాడిచెట్టు ఎక్కాల్సి వస్తుందని అనుకోలేదు. తాళి కట్టేదాకా బుజాల మీద ఎత్తుకు తిరిగిన గోపాలం, మెళ్ళో మూడు ముళ్ళు వేసి నీ దుంపతెగ.... ఇవ్వాల్టినుండి నిన్ను ఎత్తుకు తిరగక్కర్లేదు...." అనుకున్నాడు. పార్వతికి ఆ మాటలు వినకుండగానే అర్థమయినట్లు చిరునవ్వు నవ్వింది. "ఎక్కడికి పోతావు మామయ్యా.........ఎప్పుడూ నీ బుజానే ఉంటాను...." అన్నట్లు చూపింది. నవ్వు రెండు చిన్న బంగారు బిళ్ళలు నా మెడకు తగిలించి ఏదో బరువు తగిలించావనుకుంటున్నావు. నేను నీ మెడకు రెండు చేతులూ తగిలించి నా బరువునంతా నీ మీద ఉంచుతాను. నన్నెత్తుకోవటం అప్పుడే



అయిపోయాం దనుకోకు'' ఛా....ఛా.... ఏమిటి ఆలోచనలన్నీ పార్వతికి అంట కట్టటం. ఊరికే నవ్వించడగాని నోరు మెదప లేదు పాపం. గోపాలానికి కోపం మళ్ళీ మామగారు ఉరఫ్ బావగారి మీదకు మళ్ళింది. ఆయనకు ఏ బాధ్యతాలేదు. పెళ్ళిచేసుకోమని అడగలేదు. ఎవరి కోసం చేసుకుంటాడు....'' అని గూడా అన్నాడట అక్కడక్కడ. తనకోసం అయితే మద్రాసు పోయి ఏ సినీమా స్టారునో చేసుకునేవాడు. తన పెద్ద వాళ్ళ కోసమే ఈ పెళ్ళి చేసుకుంది. నాలుగు సంబంధాలు చూసినప్పుడు నలుగురూ నచ్చారు. తనకు పాతికేళ్ళువచ్చే....రెండు ఏళ్ళు తక్కువ అనుకోండి. పోనీ ఇరవై మూడు. అంతేగాని పదమూడు ఏళ్ళు కాదుగా. పద్దెనిమిది ఇరవై ఏళ్ళ ఆడపిల్లలు తనని చూసి సిగ్గుపడుతూ పెళ్ళిచూపుల్లో కూర్చుంటే తనకి అంతకంటే ఎక్కువ సిగ్గు వచ్చింది. సూటిగా చూడలేక కిటికీల వంక, వంటింటివైపు, అత్తగారి వైపు చూస్తున్నట్లు తలకాయ తిప్పుతూ మధ్య మధ్య పిల్లవంక చూస్తూ కూర్చున్నాడు. తనకి అన్నీ గుర్తే. అందులో ఏ పిల్లని పెళ్ళిచేసుకున్నా బాగానే ఉండేది. అన్నిటికీ ఈ నరసయ్యే అడ్డు. దానికితోడు అమ్మ. "ఒసేవ్ మన పార్వతిని గోపాలానికి పెళ్ళిచేస్తే బావుంటుందే, అక్కడా యిక్కడా సంబంధాలు చూడటం ఎందుకు'' అని అంతటితో ఊరుకోకుండా "ఈ పెళ్ళి చూసిపోవాలనివుందే'' అంది. ఎక్కడికి వైకుంఠానికి. నన్నింత ఉసురు


పెట్టుకుని వైకుంఠానికి పోవలసిందే. సూటిగా యమలోకానికి పోయి ఉంటుంది. యమధర్మరాజు రెక్కలు విరిచికట్టి "నీకేం పోయేకాలం.... గోపాలానికి ఇష్టంలేని పెళ్ళి బలవంతాన ఎందుకు చేయించావు" అని నిలేసి అడగడూ? పుణ్యగతులంటూ యేమిటి. అబ్బే....పునరపి జననం.... పునరపి మరణం మళ్లీ మానవజన్మ ఎక్కడిది? ఏ చీమగానో, దోమగానో పుట్టుతుంది. గోపాలానికి వక్కసారి భయంవేసినట్లయింది. చేతిమీద చిచ్చేట్లు కుడుతున్న గండుచీమ అమ్మమ్మ కాదు గదా. "వరేయ్....కక్షపంగా నీకు పెళ్ళి చేసిపెడితే....అన్ని మాటలంటావ్రటరా" అని మళ్లీ గట్టిగా చేతిని కరుస్తున్నట్లుగా తోచింది. "అమ్మమ్మోవ్....విన్నేం అనను. నా చేతిని వదిలేయి ..." గోపాలం చీమ కనిపిస్తుందేమోనని చూశాడు. చేతికి వెనకవైపున్నది చీమ. నరసయ్య పొగవదులుతూనే ఉన్నాడు. వాడు జన్మలో చుట్ట కాలవకుండా ఉపాయం చూడాలి. అమ్మమ్మ అంటే మటుకు నరసయ్య అండలేకపోతే ఈ పెళ్ళయేదికాదు....పెళ్ళిపెళ్ళి అని ఆత్రం పడుతున్న తనను తీసుకెళ్ళి ఈ పెళ్ళి చేసేవాళ్ళు కారు. పెద్దమనిషి కాకుండా పార్వతికి పెళ్ళి తొందరేమిటి నాలుగేళ్ళు ఆగి చూద్దాంలే" అని వెంకటరామయ్య అంటే గూడా వినిపించుకోకుండా ఈ నరసయ్యే ఈ పెద్దరికం వహించాడు. గోపాలానికి మటుకు ఏం అంత వయస్సుందని. ఇరవై ఏళ్ళే గదా అన్నాడు. ఇరవై ఎక్కడ పాతికేళ్లు వస్తేను. పోనీ రెండు తక్కువ ఇరవైమూడు ఏళ్లు. చదువక్లేవు గాని. బి ఏ. అయిపోయి. ఏ ఇంటరు అమ్మాయినో ప్రేమ వివాహం చేసుకుని కొడుకునికని ఎత్తుకుని తిరిగే వయస్సు కాదూ? నరసయ్యదేం పోయింది. దేవుడు తనకో పిరికితనం పెట్టాడు. ఎదిరించి ఏం చెప్పలేదు రోషము లేక పోయినా సరిపోయేది. రోషం తగ్గ మీసం గూడా ఉంటే అందం. అలంకారము. పెళ్ళిరోజు పల్లకిలో మేనకోడలు ఎదురుగా కూర్చుంటే స్నేహితులంతా తమ పెళ్ళాలతో పక్కన నడుస్తుంటే ఎంత సిగ్గు వేసింది.

"పల్లకి ఎందుకోయి గోపాలం.... పెళ్ళికూతుర్ని చంకనేసుకుని రాలేవూ...." అన్నట్లు అంతా చూస్తున్నట్లు. పార్వతి తనవంక చూస్తూ సిగ్గు పడుతున్నట్లు తలవంచుకోవటం. దాని మొహం సిగ్గు. వకవంక పళ్ళు మండుతుంటేను

సరే అయిందేదో అయిందని అయిదేళ్ళు ఆగాడు. అమ్మాయిని అత్తవారింటికి పంపమంటే. ఆషాఢ.....శ్రావణం....కార్తీకం.... మళ్లా ఆషాఢం .. మళ్ళీ శ్రావణం. ఈ పన్నెండున్నూ మాసముల పేర్లు అని వీధిబడిలో చదువుకున్నవే. వల్లించటమే గాని కావ



యువ




రానికి పంపరాయె. పండగకీ పబ్బానికి తనను తీసుకెళతారు. కబుర్లు కాకర కాయలు చెపుతారు. లడ్డూలు జిలేబీలు పెడతారు. అన్నీ బాగానే ఉంటాయి. ఇంట్లో ఉన్నది ఒక్కటే గది. అక్కడ మామగారు ఉరఫ్ బావగారు కూర్చుం టారు. మిగతా ఇల్లంతా ఇంట్లో అంతా తిరుగుతారు. పార్వతితో వంటరిగా మాట్లాడాలంటే కుదరదు....ఏకాఫీ అన్నా పట్టుకు వచ్చినప్పుడు మామయ్యా.... పంచదార సరిపోయిందా....''అని అడుగు తుంది.'' ''మామయ్యా'' అని పిలుస్తే మరీచీకాకు. పిలుస్తే....మొగుడూ.... అని పిలవాలి....లేకపోతే ఏమండీ....అని పిలవాలి....ఇంకా మామయ్య నెత్తిమీద ఎక్కుదా మనుకుంటున్నది. గోపాలం చికాకుపడి ''మామయ్య మాట మరచిపో'' అన్నాడు హఠాత్తుగా వకరోజున పార్వతి విశ్చేష్టు రాలయింది. ''ఏం మామయ్యా అట్లా మాట్లాడుతున్నావు....'' అంది తెల్లబోతూ.

''మామయ్య అధ్యాయం పెళ్ళితోనే అయిపోయింది....ఇప్పుడు నీ మొగుణ్ని మొగుణ్ని. మన పెళ్ళి అయినసంగతి అంతా మరిచిపోయారు....ఆఖరికి నువ్వు గూడా....మళ్ళీ ఎప్పుడన్నా మామయ్యా అనిపిలిచావంటే గూబ లెక్కేసాను....'' అన్నాడు గోపాలం ధుమధుమలాడుతూ.

''గూబ లెక్కేయ్యటం .... మామ య్యలు చేసేపని....! అంది పార్వతి.

''అయితే....'' అన్నాడు గోపాలం.

''అంతే....'' అంది పార్వతి చివా లున వెళ్ళిపోతూ. గోపాలం ఆలోచనలో పడ్డాడు. పార్వతి చాలామారింది. మనిషి మనసు పెరిగినాయి. తనే ఇంకా మామ య్యను అనుకుంటూ, మామయ్యలాగా ప్రవర్తిస్తున్నాడు. ఆరోజురాత్రి వరం డాలో పార్వతి మెల్లిగా పక్కన వచ్చి

కూర్చుంది పార్వతి.

"మామయ్యా...కథ వకటి చెబు తావా...."

"కథలు చెప్పేరోజులు వినేరోజులు వెళ్ళిపోయినాయి...."

"అప్పుడే...ఎక్కడ మామయ్యా... రాజుగారికి ఏడుగురు కొడుకులు... అందులో ఒక చేప ఎండలేదు ఆ కథచెప్పు మామయ్యా. ఇంతకీ ఆచేప ఎందుకు ఎండలేదో తెలుసా..." పార్వతి నవ్వుతోంది.

గోపాలం చుర చుర చూశాడు.

"పోనిలే...నీకు చెప్పటం ఇష్టం లేకపోతే.. నేను చెబుతా విను...మంచి కథ" ఒక ఊళ్ళో రుక్మిణి అనే అమ్మాయి ఉంది...కృష్ణుడు అనే అబ్బాయి రథంలోవచ్చి ..అప్పుడు కార్తు రేపుగా అందుకవి రథంలో వచ్చాడు .. రుక్మిణిని అమాంతంగా ఎత్తుకొని... మామయ్యా నువ్వు నన్ను ఎత్తుకు నేవాడివే అట్లాగు..." పార్వతి గొంతు గద్గదమైంది. కళ్ళల్లోకి నీళ్ళు వచ్చాయి. గోపాలం వంక చూడలేకపోయింది. కంటిరెప్పలు టప టప లాడినాయి. నీటి చుక్కలు ముత్యాల్లాగా చెక్కిళ్ల మీదుగా జారిపోయినాయి.

"పార్వతీ..."ఇంట్లోనుంచితల్లి పిలుపు రాగానే పార్వతి తనవంక ఆశగాచూస్తూ లోపలకు వెళ్ళిపోయింది. మళ్ళీ పార్వతితో వంటరిగా మాట్లాడటానికి వీలు కుదరలేదు. అయితేనేం ఈసారి ఆఊరు వచ్చినప్పుడు వాళ్ళఇంటికి రానేలేదు. గుడిదగ్గర గుర్రబ్బండీ నిలబెట్టాడు. పూజారి చేతులో రూపాయికాసు పెట్టాడు ఒక ఉత్తరం వ్రాసి ఇచ్చాడు పార్వతి తలిదండ్రులు లెవరు వచ్చినా సరే ఇమ్మని. "అందులో ఒక్కమాటే వ్రాశాడు. నా భార్యను నేను తీసుకు పోతున్నాను. దీనికెవరూ బాధ్యులు కారు... శుక్రవారం సాయంత్రం పార్వతి గుడికివస్తుంది. మామూలుగా నడిచిపోతుంది. స్తంభం దగ్గరకువచ్చి ప్రదక్షిణాలు మొదలు పెట్టేలోగానే గుర్రబ్బండీ ఇస్మాయిల్ కబురు తెచ్చాడు "మీనాన్న గారెందుకో తొందరగా రమ్మన్నారు..." ఇస్మాయిల్ తెలిసినవాడే. ఊరు ఎప్పుడు వెళ్ళినా బండీ అతనే కడతాడు. ఏమిటినంగతి అంది పార్వతి విస్వెరపోతూ. "తెలియదమ్మగారూ....బండీలో తీసుకుని రమ్మన్నారు..

"సరే....పద...." పార్వతి గుళ్ళోకి పోకుండానే దణ్ణం పెట్టేసి బండి ఎక్కింది. ప్రహరీగోడ దాటుతుండగానే గోపాలం బండిలోకి వచ్చేశాడు. "ఇదే....రథం అనుకో...." అన్నాడు."స్టేషనుకు పోనీ" అన్నాడు ఇస్మాయిల్ తో. గుర్రం డెక్కలు కరకర రోడ్ మీద టకటకమంటూ డోలు వాయిస్తున్నట్లుంది. గుర్రం సకిలిస్తే తాషామరపా వాయిస్తున్నట్లుంది రోడ్ మీద జనం ముచ్చటగా తమవంక




చూస్తుంటే నిజానికి ఇదే పెళ్ళి ఊరే గింపు అనుకున్నాడు గోపాలం.

పెద్ద రోడ్ మీద బండి రాగానే నరసయ్య సోడా కొట్టుదగ్గిర కనిపించాడు. కాలుస్తున్న చుట్ట గబుక్కున జల్లమీద పెట్టేసి "ఒరేయి గోపాలం....గోపీ...." అంటూ పిలిచాడు.

"బండీ సూటిగా స్టేషనుకుపోనీ.... ఎవరుపిలిచినా ఆపక్కర్లేదు...."అన్నాడు గోపాలం. బండీ ఆగకపోవటం చూసి నరసయ్య నాలుగడుగులు వేశాడు. చెంచు రామయ్యను పిలిచాడు భద్రయ్యను అడిగాడు గోపాలం ఎప్పుడు వచ్చింది ఎవరికీ తెలియకన్నారు. అంతా కలిసి స్టేషను వైపు బయలుదేరారు మరో బండీ చేసుకుని.

గోపాలం దారిలో పూలు కొన్నాడు. పకోడీల పొట్లాం. జీడిపప్పు పాకం రామయ్య కొట్లో పొట్లాం కట్టించాడు. స్టేషనుదగ్గర సోడాకొట్లో ద్రాక్ష తాగారు. రైలు పట్టాలదగ్గర నిలబడి పిల్లలు ఎప్పుడు ఇస్తారా అని చూస్తున్నారు. ఊరవతల సరివితోపుల వెనక పొగ కనిపించింది. రైలు రానిదే పొగరాదు. రైలు వచ్చేస్తున్నది రైలు కంటేముందు నరసయ్య తన సైన్యంతోసహా ప్లాట్

ఫారంమీద టిక్కెట్లులేకుండా వచ్చేశాడు. "గోపాలం....ఎక్కడికిరా ప్రయాణం ఎప్పుడొచ్చావు. అప్పుడే వెళ్ళటానికి!" అని పార్వతితో 'నువ్వు గూడా వచ్చావు ....అమ్మా....నాన్నా ఏరీ అవి...." అడిగాడు.

గోపాలం కత్తితీసి యుద్ధవేపి వీళ్ళం దర్నీ గెలిచి పార్వతిని రైలెక్కించుకు పోవాలి. కాని....గోపాలానికి కాలు చెయ్యి ఆడటంలేదు. నోరు మెదపలేదు. రైలు వస్తున్నదప్పుడో. గుండెల్లో గుబ గుబనో తెలియకుండా ఉన్నది పార్వతి వంక చూశాడు పూజారిని వెంటబెట్టుకుని మరో గుర్రబ్బండీలో పార్వతి తలి దండ్రులు వానేవచ్చారు.

"ఏమి పనిరా ఇక్కి గోపాలం....పద ఇంటికి..." అన్నాడు మామగారైన బావగారు. పార్వతి వెళ్ళి తల్లిదగ్గర చేరింది. గుర్రబ్బళ్లు అందరినీ ఎక్కించు కొని తిరుగుముఖం పట్టాయి.

చెంచురామయ్య. నరసయ్య చెవులు కొరుక్కున్నారు. గోపాలాన్ని పక్కకు పిలిచారు, పూజారిని పిలిచారు. "నువ్వు పార్వతిని తీసుకుని రేపే, రైల్లో వెళ్ళు దువుగాని....ఈ రాత్రికి ముహూర్తం పెట్టించి ఆ మొక్కు కానివ్వటం అందరికి మర్యాద....గౌరవం....పెద్దవాణ్ణి చెపు తున్నాను...." పూజారి పౌరోహిత్యానికి పూనుకుని పెద్దరికానికి సూచనకు పొడుం పీల్చి తుమ్మకుండా ప్రయత్నించేశాడు.

గోపాలం ఇరుకున పడిపోయాడు. ఏమనా టానికి తోచలేదు.

"శాస్త్రిగారూ మా గోపాలం ఒప్పు కున్నాడు....ముహూర్తం అర్ధరాత్రి పన్నెండు దాటకుండానే ఏర్పాటు చెయ్యండి...." అన్నాడు చెంచు రామయ్య.

ఇంకా పొద్దు కూకటానికి చలా టైముంది.

"ఏంకావాలి చెప్పండి...." అన్నాడు నరసయ్య

"కర్జూరకాయలు, వక్కలు, తమల పాకులు...." అన్నాడు శాస్త్రి.

"మల్లెపూలు గులాబిపూలు అత్తరు ఆపిలుపళ్ళు...." అన్నాడు చెంచు రామయ్య.

"ఆ గదినిండా మిరపకాయ డబ్బాలు చింతపండు బుట్టలు....ఎలికలు....పంది కొక్కులు....బొద్దింకలు....ఈ గది ఖాళీ చేసేటప్పటికి తెల్లవారుతుంది...."

"మాగది కాళీచేయిస్తాను....." అన్నాడు నరసయ్య పక్కఇల్లేగదా అన్నధీమాతో. ఫాను తీసుకురండి ఆ కిర్రు మంచం తీసేసి మాష్టరుగా రింట్లో పట్టిమంచం పట్టుకురండి.." అందరికి తలొక పని పురమాయించాడు చెంచురామయ్య.

"గోపాలం పద...షికారుకు పోయి వద్దాం..."

గోపాలం గుండెల్లో దడ తగ్గసేలేదు

అనుకోకుండా పరిస్థితులు తారుమారయి నాయి కాలవగట్టంబడీ పొలాల్లోకి పోయాడు ఒకళ్ళిద్దరు స్నేహితులుగూడా వచ్చారు

"ఏంరోయి గోపాలం...ఇవ్వాల్టికే తదరా...మమ్మల్ని నీతో షికారుకు రానిచ్చేది..." అంటూ వెంట బయలు దేరారు. నరసయ్య, పొగాకు తీసి చుట్ట ముట్టించి' దేనికయినా ధనియాలుండా లిరా గోపాలం..." అన్నాడు.

"దనియాలు ఏం తక్కువయనాయని నీకేం తీసిపోడు గోపాలం..." అన్నాడు చెంచురామయ్య.

"ఆ...నేను చేసినపని వీడొక్కనాటికి చెయ్యలేదు......నేనయితే రైలుస్టేషను నుంచి తిరిగివచ్చే వాడినా"

"నువ్వు రైలుస్టేషనుదాకా గూడా పొయ్యే వాడివికాదు..."

"దర్జాగా వెళ్ళేవాడిని"

"ఆ........."

"ఆ...అంటే సరికాదు. నలుగురిని తన్ని రైలెక్కి వెళ్ళేవాడిని...నా వయసులో పదిమందిని తన్నేవాడిని......తెలుసా..."

"నువ్వు తన్నావో......తన్ను లే తిన్నావో నాకన్నీ తెలుసు..."

"తింటాను...తినిపిస్తాను...నాదమ్మ ఈకాలపు వాళ్ళకి ఎక్కడిది...నేను చేసిన పని వాళ్లేం చెయ్యగలరు చెంచు రామయ్యా" నరసయ్య తాడిచెట్టుకి అనుకుని నిలబడి "ఇట్లాంటి తాడి చెట్టుని పదిసార్లు ఎక్కిదిగే వాడిని ఏక బిగువున" అన్నాడు

"ఊరికే కోతలు కొయ్యక "

"కోతలు కాదు...అప్పుడు సంగతి సరే...ఇప్పుడెక్కిదిగి వస్తాను...ఏంతో చెప్పు..."

"నువ్వు వకసారి ఎక్కితే... మా గోపాలం పదిసార్లు ఎక్కగలడు..."

"పందెమా..."

"ఆ...పందేమే... చేతి ఉంగరాలు పందెం..."

"రైటు..."

నరసయ్య బుజంమీద ఉత్తరీయం తీసి నడుముకి చుట్టాడు. గోపాలం తాడి చెట్టు ఎక్కాడు కాని ఈ పందెంలో తనని అనవసంగా ఇరికించాడుగనా అని చూస్తున్నాడు. నరసయ్య తాచుపాములా తాడిచెట్టు పైకిపాక్కుని పోతున్నాడు.

"నరసయ్యా...జాగ్రత్తగా...పందెం పీడబాయిరి...అలుపువస్తే దిగెయ్..." అంటున్నాడు చెంచురామయ్య నరసయ్యను ఉడికిస్తూ.

"ఇదొక్క లెక్కేమిటి నాకు..." నరసయ్య పైదాకా ఆగకుండా పాకి మెవ్వులోకిపోయి మళ్లా దిగివచ్చేశాడు. "ఇంకోసారి ఎక్కనా మళ్ళా..." అన్నాడు.

"ఎక్కింది..చాల్లే. అరేయి గోపాలం నువ్వుగూడా పోయిరారా ' అన్నాడు

యువ

చెంచురామయ్య తనమీది ఉత్తరీయం తీసి గోపాలం నడుముకి చుట్టుతూ గోపాలం తాడిచెట్టుపైకి చూశాడు అ ఆకుల చివర మొవ్వలో పార్వతి కూర్చుని రమ్మని పిలుస్తున్నట్లు తోచింది. కట్టుకున్న భార్యతో కాపురం చెయ్యాలంటే ఎన్ని ఆటంకాలు. ఎన్ని విచ్చెనలు. ఎన్నిపాములు. గోపాలం చెట్టుపైకి ఎగబాకాడు చివరిదాకా వెళ్ళాడు. నరసయ్య! "జాగ్రత్తగా...గోపి" అంటూనే ఉన్నాడు.

"నీకంటె వందరెట్లు నయం వాడు చూడు ట్లా పాకాడో పైకి..." అని "దిగిరారా...గోపాలం...చాలుగాని..." అన్నాడు చెంచురామయ్య.

"ఆ మొవ్వలోకి పోయిరావాలి... పైదాకా ఎవరన్నా ఎక్కుతారు......నరసయ్య చుట్ట ఆరిపోతే మళ్ళీ ముట్టించాడు. పొగ గోపాలం కంటే తొందరగా పైకి పోతోంది.

"సరె ... మొవ్వలోకి పోయిరా గోపీ..." చెంచురామయ్య గొంతు చించుకున్నాడు.

గోపాలం మెల్లిగా మట్టలు కట్టుకుని పైకి దూసుకుంటూ వెళ్ళాడు.

"అయిందా, తియి . ఉంగరాలు..." అన్నాడు చెంచురామయ్య..."

"వాడిని దిగి రానీ..."

"దిగిరారా గోపీ..."

గోపాలం చెయిమీద చీమ కుటుతూనే ఉంది. ముఖంమీద చెమటకారుతోనే ఉన్నది. వక్కసారిగా గట్టిగా కాళ్ళతో చెట్టువాటేసుకు మట్టల్లోంచి కిందకుజారి చెట్టు చేతుల్తో పట్టుకున్నాడు చేతిమీద గూడా అక్కడక్కడా గీరుకు పోయింది.

"తియ్యరా నరసయ్యా! ఉంగరాలు అన్నాడు చెంచురామయ్య. "

"చెట్టెక్కితే ఉంగరాలు ఎవడిస్తాడోయి... వాడూ ఎక్కాడు.... నేనూ ఎక్కాను... చెట్టు...." నరసయ్య ఉంగరాలకి పంచె అంచుతో మెరుగుపెడుతున్నాడు.

"నీ బుద్ధి పోనిచ్చుకున్నావుకాదు .." అన్నాడు చెంచురామయ్య. "మాటమీద నిలబడాలి...."

"ఏమిటోయి మాటమీద నిలబడేది... నువ్వు ఎక్కు అప్పుడు ఉంగరాలు ఇవ్వకపోతే అడుగు....ఉంగరాలే కాదు....నామీద ఉత్తరీయం తీసి నీ కాళ్ళదగ్గర పెడతాను...."

మాటలు ముదురుతున్నాయి. చెంచురామయ్య చెట్టు ఎక్క ప్రయత్నం చేయుచున్నాడు. నరసయ్య ఉంగరాలు చూసుకుంటున్నాడు. భద్రయ్య ఈ చెట్టు తను కూడా ఎక్కాల్సి వస్తుందేమోనని ఆలోచనలో పడ్డాడు. ఒకపక్క పొద్దు కుంకుతోంది. ఆకాశం తలలో ముడిచిన మల్లె చెండులా కనిపిస్తున్న చంద్రబింబంవంక చూస్తూ వయసుమళ్ళిన పగల్లాంటి ఆ జనాన్ని వదిలి వయసులోవున్న వెన్నెలలాంటి పార్వతికోసం పరుగెత్తుకుంటూ పోయాడు. మల్లెపూల్లో మునిగిపోయిన పార్వతి గోపాలాన్ని గుమ్మంలోనే "ఏమండీ! అంటూ పలకరించింది." "అమ్మయ్య....మామయ్య...." అని పిలవలేదు అనుకున్నాడు గోపాలం.